అంతటా పండగ శోభ

- మార్కెట్‌లో దీపావళి సందడి
- పెరిగిన బాణసంచా ధరలు



పెందుర్తిలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

పెందుర్తి: ప్రమిదల్లో ఒత్తులు వెలగనున్నాయి. చిచ్చుబుడ్లు విరజిమ్మనున్నాయి. మతాబులతో చిన్నారులు సందడి చేయనున్నారు. యువకుల చేతుల్లో తారాజువ్వలు నింగిని తాకనున్నాయి. వెలుగుల దీపావళి వచ్చేసింది. దీపావళి పర్వదినం కోసం నియోజకవర్గం ముస్తాబైంది. పూజాసామగ్రి, బాణసంచా కొనుగోలు దారులతో శనివారం సాయంత్రం ప్రధాన కూడళ్లు సందడిగా కనిపించాయి. దివ్వెలు కొట్టేందుకు చెరకు గడలు, గోగు పుల్లలు కొనుగోలు చేశారు. మట్టి ప్రమిదలు జోరుగా అమ్ముడయ్యాయి. వివిధ రకాల ఆఫర్లతో బాణసంచా దుకాణదారులు వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఆదివారం పూర్తి స్థాయిలో మందుగుండు సామగ్రి కొనుగోళ్లు జరగనున్నాయి. అయితే బాణసంచా ధరలు బాంబుల్లా పేలుతున్నాయి.

వాతావరణం అనుకూలం

దీపావళికి వాతావరణం బాగుండడంతో వ్యాపారులు సంతోషిస్తున్నారు. శనివారం రాత్రి కొనుగోళ్లు మోస్తారుగా ఉన్నా ఆదివారం ఉదయం నుంచి ఊపందుకుంటాయని బావిస్తున్నారు. అయితే చైనా టపాసులు కూడా వీరికి ఇబ్బందికరంగా మారాయి. కొందరు వ్యాపారులు బ్లాక్‌లో చైనా టపాసులను తీసుకురావడంతో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ధరలు పెరిగినా ప్రజలు తప్పనిసరి పరిస్థితిలో పిల్లల కోసం కొనుగోలు చేశారు. వ్యాపారులు ఎంత ఆఫర్లు ఇచ్చినా రూ.వేలు పెడితేనే గాని ఇంటిల్లపాది సరిపడా టపాసులు రాలేదని చెప్పుకొచ్చారు.



పెందుర్తిలో మట్టి ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు

అప్రమత్తంగా ఉండాలి

దీపావళిని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలి. ప్రతీ బాణసంచా దుకాణం వద్ద కచ్చితంగా నీరు, ఇసుక పెట్టుకోవాలని దుకాణదారులకు సూచించాం. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పిల్లల చేతికి బాంబులు ఇవ్వకపోవడం ఉత్తమం.

– శ్రీనివాసరావు, ఎౖస, పెందుర్తి.

రాష్ట్రంలో ప్రగతి పరుగు



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. కన్నూరు పంచాయతీలో ఆదివారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ సంక్షేమ యాత్ర–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులిచ్చి పూల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేకు సర్పంచ్ గొల్లవిల్లి కృష్ణవేణి, ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. మంత్రిపాలెం–మడకపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ ప్రాజెక్టు ఆర్థిక సాయంతో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రహదారిని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి కన్నూరు గ్రామ పంచాయతీలో రూ.16.99 కోట్ల మేర సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడానికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, వైస్ ఎంపీపీ బి.నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పార్టీ నాయకులు సప్పా సన్యాసిరావు, కె.భాస్కర్, మడక గణేష్, గంతకోరు రవి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



బాధితుడి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ప్రతి అందజేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: పెదముషిడివాడ గ్రామానికి చెందిన అందయ్ కార్తీక్(16) కొంత కాలం నుంచి బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన కార్తీక్‌కు మెరుగైన వైద్యం పొందడానికి ఆర్థిక సహాయం చేయించాలని సర్పంచ్ కుమారుడు పల్లా అప్పారావు ఇటీవల గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ను కోరా డు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ కోసం సిఫార్సు చేశారు. కార్తీక్ వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.50 లక్షలు మంజూరు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూ రైన సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీని ఎమ్మెల్యే అదీప్ రాజ్ శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. పార్టీ నాయకులు యలమర్తి బుజ్జి, కలవలపల్లి సత్యనారాయణ, అరుణ్, బొండా అరుణ్ పాల్గొన్నారు.

జోరుగా బాణసంచా విక్రయాలు

సబ్బవరం: దీపావళి సంబరాలు చేసుకునేందుకు మండల వాసులు సిద్ధమయ్యారు. శనివారం బాణసంచా విక్రయాలు జోరందుకున్నాయి. అయితే మండలంలోని సబ్బ వరం, గుల్లేపల్లి,మల్లునాయుడుపాలెం,మొగలిపురం,సూరెడ్డిపాలెం గ్రామాల్లో 30 వరకు దుకాణాలకు అనుమతులు ఇచ్చారు. అయితే దుకాణాల ఏర్పాటులో మాత్రం నిబంధనలు పాటించడం లేదు. అయితే తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారి లైసెన్స్‌లు రద్దు చేస్తామని సబ్బవరం ఫైర్ ఆఫీసర్ దిలీప్‌కుమార్ తెలిపారు.

యువతకు ఉపాధి కల్పనపై దృష్టి



విద్యార్థులతో యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్

సబ్బవరం: మండలంలోని దేవీపురం సమీపంలోని డాన్ బాస్కో స్కిల్ ట్రైనింగ్ సెంటర్లో ఈ ఏడాది నుంచి రెండు కొత్త కోర్సులు ప్రారంభించినట్టు డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ అరుల్దాస్ తెలిపారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కొత్త కోర్సులు ప్రవేశపెట్టినట్టు ఆయన చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేశ్ రాజ్ విద్యార్థులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా ట్రైనింగ్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ జి. సత్యనారాయణ, నాయకులు కర్రి శ్రీనివాసరావు, వివేకానంద స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు.



అప్పన్న అన్నప్రసాద పథకానికి విరాళాలు



దాతకు బాండ్ అందజేస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్న ప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. నగరంలోని దుర్గానగర్‌కు చెందిన సంగు ఆంజనేయరెడ్డి లక్ష 1116 రూపాయిలు అందజేశారు. దాతకు దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి అన్నప్రసాద బాండ్ అందజేశారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి శాశ్వత అన్నప్రసాద పథకానికి హనుమంతవాకకు చెందిన ఎం.అప్పలనాయుడు, సత్యంనాయుడు అనే దాతలు లక్ష 116 రూపాయిల విరాళం అందజేశారు. దేవస్థానం తరపున దాతలకు సూపరింటెండెంట్ కనకరాజు అన్నప్రసాద బాండ్ అందజేశారు. పీఆర్వో నాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన నిరసన

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీలో డస్ట్ అలవెన్స్ అగ్రిమెంట్‌ను అమలు చేయాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాసవరపు అప్పలనాయుడు డిమాండ్ చేశారు. డస్ట్ అలవెన్స్ అగ్రిమెంటుకు అమలు చేయనందుకు నిరసనగా శనివారం ఎన్టీపీసీ ఎదుట కార్మికులు రెండో రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, కార్మిక నాయకులు బొట్టా రమణ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం



జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ మండల కన్వీనర్ కర్రి బాబు తదితరులు

సబ్బవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కర్రి బాబు అన్నారు. మండలంలోని ఆరిపాక సచివాలయం పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి.. పల్లెకు పోదాం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా కన్వీనర్ కర్రిబాబు పార్టీ నేతలతో కలిసి శుక్రవారం రాత్రి గ్రామ సచివాలయంలో బస చేశారు. శనివారం ఉదయం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీసెల్ అధ్యక్షుడు కొటాన రాము, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్, నాయకులు బోకం రామునాయుడు,సబ్బవరపు నారాయణమూర్తి,శరడగం రాము, ఐడీ బాబు, యడ్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ముత్తంశెట్టి



ముత్తంశెట్టికి ప్రసాదం అందజేస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రసాదాన్ని ఈవో శ్రీనివాసమూర్తి అందజేశారు. అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, వైఎస్సార్‌సీపీ 98వవార్డు ఇన్‌ఛార్జి ఎర్ర వరహా నరసింహం, నాయకులు నడింపల్లి రామరాజు తదితరులు ముత్తంశెట్టి వెంట ఉన్నారు.

ముత్తంశెట్టి దృష్టికి షాపింగ్ కాంప్లెక్స్ సమస్య

సింహగిరిపై ప్రసాద్ స్కీమ్‌లో భాగంగా నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్‌లో తమకు న్యాయం చేయాలని వ్యాపారులు ఎమ్మెల్యే ముత్తంశెట్టినికోరారు. సింహగిరికి వచ్చిన ఆయన్ను వ్యాపారులు కలిసి సమస్యలు వివరించారు. అధికారులను ఆరా తీయగా వ్యాపారుల ఆమోదం మేరకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. దీంతో స్పందించిన ముత్తంశెట్టి అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని వ్యాపారులకు సూచించారు.

ఎమ్మెల్సీ రఘురాజుకు ఘన స్వాగతం



ఎమ్మెల్సీ రఘురాజుకు స్వాగతం పలుకుతున్న సురేష్‌రాజ్

సబ్బవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుపతి పాదయాత్ర చేపట్టారు. ఆయన స్వగ్రామం విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం బొడ్డవరం నుంచి తిరుపతి వరకు 43 రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి స్వామివారిని దర్శించుకోనున్నారు. దీనిలో భాగంగా సబ్బవరం చేరుకున్న ఆయనకు మండలంలోని చిన్నయ్యపాలెం సమీపంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ శనివారం ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పాదయాత్రకు త సంఘీభావం తెలిపారు.

డాక్‌యార్డులో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నేవీ అధికారులు

సింధియా: నేవీ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా నేవల్ డాక్‌యార్డ్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం నిర్వహించారు. దీన్ని ఆడ్మిరల్ సూపరింటెండెంట్ అడ్మిరల్ ఆర్. విజయ్‌శేఖర్ సమక్షంలో ఈస్టర్న్ నేవల్ కమాండ్ సర్జన్ అడ్మిరల్ ఆర్. రవి ప్రారంభించారు. 219 మంది డాక్‌యార్డ్ స్కూల్ అప్రెంటిస్‌లతో పాటు సర్వీస్, డిఫెన్స్ సివిలియన్ సిబ్బంది రక్తాన్ని దానం చేశారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

I.A.910/2022 in O.S.598/2018

Between :

Medapati Venkata Viswanadha Rao ...Petitioner/Plaintiff

And

Bojja Aruna Kumari ...Respondent/Defendant

NOTICE

To, **The Respondent:**

Bojja Aruna Kumari, W/o.Gangadhara Rao, aged 47 years, Teacher (Running Private School) R/at D.No.20-97, Near Simhadri Hospital, Bharat Nagar, Prahladapuram, Gopalapatnam, Visakhapatnam

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A against you and the matter stands posted to **28-11-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-11-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

P.G. BHAVANI, Advocate, Visakhapatnam, **Cell: 9491897487.**

దీపావళి సంబరాలు



దీపావళి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెందుర్తి: సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిచ్చుబుడ్లు, టపాసులు కాల్చి సందడి చేశారు. దీపాలు వెలిగించారు. ప్రిన్సిపాల్ స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118 8520957200

FLAT FOR SALE
SIRIPURAM JN. In Lowest Price. 750 Sft. 2 B/R Semi-Commercial Flat for sale. 2nd Floor Total. Nr. Dutta Island, Total Cost : 38Lakhs
90636 48400

Real Estate

- Wanted Immediately Vizag City out rate, Semi Development (50% out rate & 50% Flats) Ph : 93951 11133 [V- 671]
- గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

- మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి సీక్ష బోర్‌వెల్ నుంచి సీలింగ్, పుట్టీ అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

FLAT FOR SALE

- North facing 1450 Sft, 3 BHK, G+3 Near Saradapeetam, Chinnamusidiwada. Cont : 96525 53818, 82477 54774 [V- 797446]
- కేవలం 4 లక్షలు డౌన్ పేమెంట్ చేసి మెగా గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో మీ సొంత ఇంటి కలను నెరవేర్చుకోండి. మీ ఫ్రీ EM. 24 నెలలు పాటు మేమే పే చేస్తాము. 3 లక్షల వరకు PMAY సబ్సిడీ కలదు. ఫోన్ : 70130 99505 [V- 5954]
- New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82988 [V-2209]
- 1600 Sft, New 3 Bed Room Flat, North facing, Lift, Car Parking at Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 5137]
- వేపగుంట, కృష్ణరాయపురం, 2 B/R 38 లక్షలు ఫ్లాట్ 30 లక్షలకే క్యాష్‌కి ఇవ్వబడును. రెడీగా వున్నది, రోడ్ ఫేసింగ్, వాస్తు లిఫ్ట్,కార్ పార్కింగ్. ఫోన్ : 93939 28803 [V- 5960]
- 900 Sft. 2 BHK. East, West Facing, Lift, Car parking Masjid Road, Kailasapuram, Visakha patnam. Ph : 91215 38353 [V- 5953]

LEASE / RENT
విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, సింగవరం గ్రామం నందు నాతవలస నుండి విజయనగరం రోడ్డుకు అనుకొని 15 సెంట్లు ఖాళీ స్థలం సెల్ టవర్‌కి మరియు డెవలప్మెంట్‌కి ఇవ్వబడును.
9848505906 8522993563

- Yendada 3BHK East, West Facing 1350 sft 5th Floor. 503 & 597. 100% Vasthu Flats Ready for Sale East (72Lakhs), West (70Lakhs) No Brokers, Cont: 90106 95599, 94400 68080. [P-193052]
- లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925sft వాస్తు, కాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్ 9396558800, 9246628802 [G-7780]
- 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 9440129192, 9908718999. [C-1263362]
- వేపగుంట, కృష్ణరాయపురం, 955sft, 2BHK రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7781]
- Premium 4BHK 2900 sft south facing 5 years old flat for sale in CBM Compound Contact: 9849121269 [HA-06796]

LAND FOR SALE

- ఆనందపురం నీళ్ళకుండీల జంక్షన్ నుండి 2.8 కి.మీ దూరంలో 1.9 ఎకరాల స్థలం అమ్మకం. సెంటు 2,95,000/- మాత్రమే. Negotiable సంప్రదించండి. ఫోన్ : 93562 95717 [V- 797056]

HOUSE FOR SALE

- Independent 5 BHK Villa for Sale in Gated Community, Panchavati, VUDA Colony, Akkireddypalem, Visakhapatnam. Interiors done. Ph: 9167321001 [HA-12534]
- 160 చ॥గ॥ (107 చ॥గ॥లో 1st & 2nd ఫ్లోర్ & పెంట్ హౌస్) మిగతాది ఖాళీ స్థలం Rents 22,000/- వస్తుంది. నెల్లిముక్కు స్టేజి ఎదురుగా పెదగంట్యాడ, N/F ఇల్లు అమ్మబడును. ఫోన్ : 90007 79205 [V- 5961]
- 146 గ॥ (17.5x75) S/F, G+1 నెలకు 26వేలు అద్దె వస్తున్న ఇండివిడ్యువల్ ఇల్లు నర్సింహవిహార్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, డాక్టర్స్ కాలనీ, శివాజీపాలెం వద్ద అమ్మకం. ఫోన్ : 92472 78880 [V- 1250]
- హౌస్ ఫర్ సేల్: సుజాతనగర్, పెందుర్తి (విశాఖపట్నం సిటి)లో పడమర, దక్షిణం రోడ్ ఫేసింగ్‌తో ప్రైమ్‌లొకేషన్, 4 రోడ్ జంక్షన్‌లో కమర్షియల్ బిట్ 330చ॥గజములు గల ఇల్లు అమ్మబడును. సం॥ 9110542711(w.e), 91778 14567. [O-191647]

PLOT FOR SALE

- VUDA 269 Syds, 39x62, W/F 50 Roads. 330 Syds (43.6x70) W/N/F. 60, 100, Roads. 165 Syds. (43.6x35) W/F. Vepagunta to Gosala. BRTC 200ft Road Facing layout full Development area Nr. BRTC Roads. Ph : 83094 94629, 98851 80930 [V- 2804]

స్థలము అమ్మకము
భీమునిపట్నం, నిడిగట్టు, నేరెళ్ళవలస, ఐ.టిపార్క్ దగ్గర, సర్వే నెం. 31/1 & 32/1-9లోని అప్రూవ్డ్ లే అవుట్‌లో ప్లాటు నెం.లు 73 & 82లో గల 888 చ॥గుల స్థలం కనీసపు ధర రూ. 1,27,87,000/-గా నిర్ణయించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఇ-వేలం ద్వారా అమ్మబడును.
98496 36969 94948 52939 81069 33889

స్థలము అమ్మకము
మధురవాడ, అన్నంరాజు నగర్, సూర్య తేజ రెసిడెన్సీ ఎదురుగా ఎల్.పి.నెం.1/1993లో ప్లాటు నెం. లు 116 & 116లో గల 622 చ॥గుల స్థలం కనీసపు ధర రూ. 2,23,92,000/- మరియు ప్లాటు నెం.లు 111 & 115లో గల 622 చ॥గుల స్థలం కనీసపు ధర రూ. 2,23,92,000/-
98496 36969 94948 52939 81069 33889

స్థలము అమ్మకము
సీతమ్మధార, ఏపీఎస్ఈబి కాలనీ, మెయిన్ రోడ్డు సమీపాన, బ్రెస్టీజ్ స్టోర్ వెనుక ఎల్ఐజి-33 నందు 200 చ॥గులతో గల 4 అంతస్తుల పాతన భవనము యొక్క కనీసపు ధర రూ. 2,60,99,000/-గా నిర్ణయించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఇ-వేలం ద్వారా అమ్మబడును.
98496 36969 94948 52939 81069 33889

- 200 Sq.yds Commercial in Midhilapuri VUDA Colony, 300 yds in P.M.Palem. Seeha Reddy : 98850 32799 [V-780479]
- VUDA Approved 311 Sq.yds. 40x70 S/F, (33' Road). Clear Title, Kodandarama Layout, Timmapuram, Kapulauppada 500 Mtrs. from Beach Road. Brokers Excuse. Ph : 95915 97984, 85006 54961 [V- 1218279]
- గాజువాక పరిధిలో NH-16 శ్రీనగర్ నందు 160 చ॥గ॥లు (30x48) ఉత్తరం ఫేసింగ్ కలిగిన 3 ప్లాట్స్ అమ్మబడును. ఓనర్ నెం. : 99855 40691 [V- 11311]
- 7 లక్షలకే 116 గజాలు, GVMC పరిధి 77వ వార్డులో ఇల్లులు మధ్య, దగ్గరలో అన్ని సౌకర్యాలు కలవు. ఫోన్ : 80196 24319 [V- 794499]
- 20 లక్షలకే ఇళ్ళులు 5 లక్షలకే 100 గజాలు ఇళ్ళ స్థలాలు విశాఖపట్నం సిటీలో ఆరిలోవ, పెందుర్తి, VZM సిటీ సమీపంలో రెడ్డిపల్లి, గుణుపురుపేట, శ్రీకాకుళం సిటీ సమీపంలో రణస్థలం. ఫోన్ : 76619 78288, 83744 82518 [V- 797003]
- భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్‌హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డుకు ఆనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ 6,999/- మాత్రమే. ఫోన్ : 96661 69013 [V- 667]
- పినగాడికి దగ్గర్లో విలేజ్ ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునే ఇంటి స్థలం చ॥గ॥ 6500/- లకే & సులభ వాయిదా పద్ధతిలో ఇంటి స్థలం చ॥గ॥ 4500/-లకే. ఫోన్ : 73964 46819 [V- 2585]
- దువ్వాడ రైల్వేస్టేషన్ దగ్గర, చంద్ర సాయి నగర్‌లో (డైరీ లే అవుట్), S/F, 260 చ॥గ॥ల VUDA ప్లాట్ అమ్మకం. ఇళ్ళకు దగ్గర. ✆ 63025 20805 [B-2287]
- తగరపువలస నుండి వైజాగ్ హైవే దారిలో కుడివైపుకి 1KM దూరంలో 133.33చ.గ. (24x50) ఈస్ట్‌ఫేసింగ్ Vuda approved స్థలము అమ్మకమునకు కలదు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. డైరెక్ట్ పార్టీ మాత్రమే సంప్రదించండి. సెల్: 9949615460 [S-1191184]

SITE FOR SALE
పెదగంట్యాడ APIIC భూములను ఆనుకొని 2800 చ॥గ॥లు W/F with boundri + officeతో మరియు 1900 చ॥గ॥ E/F boundri office Sites అమ్మకానికి కలదు.
77026 91999

LOST OF PASSPORT
I, GEDELA YESU RAMAMOHANA RAO S/o Venkateswara Rao, Residing at D.No. 9-19-46/2, Flat No. 202, Vinayagar Vijaya Laxmi Apartment, Near Tycoon Hotel, CBM Compound, Visakhapatnam- 530003. I lost my Original Passport bearing No. N9657369 while Iam travelling on bike from my Residance to CBM Compound area for getting Xerox Copies on 23.10.2023. If anyone found please return to the above address. Cell No. 8008499746

SITE FOR SALE

- P.M.Palem Commerical 233 SQY, Rushikonda 300 Sq.Yds. E/F VUDA Approved Sites for Sale B.N.Reddy : 91825 65294 [V- 11314]

TO - LET

- 3 BHK 1800 Sft Flat for Rent Near Iskon Temple Sagarnagar Vizag. Contact : 93931 01066 [V-6613]
- 3 Floors Commercial/ Office Space N/F for Rent at Madhurawada Nr.Highway Each Floor 1600 Sft G.Floor Parking © 9704480549. [C-1263394]
- TOLET for COMMERCIAL SPACE SECOND FLOOR (1700 Sft) For Banks, offices, Companies, Clinics, Studios etc. PM Palem 80 Feet Road. Contact: 9490708277, 6281660559. [C-777415]

Services

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

HOME NEEDS

- దోమల బారినుండి రక్షణకై Hayan Masquito Screens మా వద్ద గుమ్మాలు, కిటికీలకు అల్యూమినియం ఫ్రేమ్‌తో కూడిన SS Mess లు & ఫైబర్ నెట్ మెస్‌లు చేసి ఇవ్వబడును. ఫోన్ : 89778 88126 [V- 797448]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2231]
- నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2242]

Wanted

- గాజువాకలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు టెలీకాలర్స్ (Female Only) కావలెను. అర్హత : ఇంటర్ / డిగ్రీ కలిగి ఉండవలెను. జీతం : 7వేలు. ఫోన్ : 98485 77745, 96666 94545 [V-794497]
- Wanted NET / Xerox Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16. Ph : 98482 81659, 90009 20204 [V- 2245]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221911]
- Required Accountant Knowledge in Tally and MS Office Exp. Min 3 Yrs. Mail ID-nagendrementerprises @gmail.com. Ph : 93984 88247 [V- 797006]
- సెక్యూరిటీ గార్డులు కావలెను : RTC కాంప్లెక్స్ / జగదాంబ ఏరియాలకు. జీతము : 10,000 - 12,000/- మరియు రిలీవింగ్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతము: 12,000 - 15,000/-. ఇతర సదుపాయాలు కలవు. ఫోన్ : 78158 10026, 81795 52684 [V- 2895]
- సాయి మొబైల్ సెంటర్ సెల్ పాయింట్‌లో పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. జీతం : 15,000/- డాబాగార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 98483 80275, 80744 47933 [V- 797004]
- Competitive Aspirant to teach Arithmetic / Pure Maths Reasoning / G.S. / English. Timing: 2:00 - 5:00 PM. Place: L.Kota. Ph: 9246714392 Freshers Can Apply. [V-5957]
- Wanted Co-Ordinator's to work in a Christian Organization. Salary: 25,000/- ✆ 8618178750 [G-469]
- విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899 [HA-813]
- MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్ : 7416297427, 7032253968 [HA-783]
- Wanted Pre Primary Teachers Biology Teachers, Computer Teachers, Maths, Physics, Chemistry. Cont: 8977095919 [G-824703]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.